# నేను.. మీ సేవకురాలిని

**- మూడో వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత**

- **సీఎం కేసీఆర్ దీవెనలతో అభివృద్ధి చేసి చూపిస్త**
- **ప్రజాసేవ చేయాలనే తపనే..**
- **ప్రతిపక్షాలకు భంగపాటు తప్పదు**



అంబేద్కర్ నగర్‌లో కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తూ కర పత్రాలను అందజేస్తున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్య నందిత

కంటోన్మెంట్, అక్టోబర్ 13: మీ ఇంటి బిడ్డగా అండగా ఉంటా.. ఒక్క అవకాశమిచ్చి గెలిపించాలంటూ కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని మూడో వార్డు బాలంరాయి అంబేద్కర్ నగర్‌లో లాస్యనందిత గురువారం రాత్రి ప్రచారం నిర్వహించారు. తనను గెలిపిస్తే సీఎం కేసీఆర్‌ను ఒప్పించి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని నిధులు తెస్తానని హామీనిచ్చారు. బస్తీవాసులకు అన్నిరకాలుగా భరోసా ఇస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు అందరూ మద్దతు పలకాలన్నారు. బీఆర్ఎస్‌తోనే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. అంతకు ముందు స్థానిక శీతల పోచమ్మ టెంపుల్‌లో ప్రత్యేక పూజల అనంతరం అంబేద్కర్ నగర్‌లో లాస్యనందిత పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా లాస్యనందిత సమక్షంలో అంబేద్కర్ నగర్ ప్రెసిడెంట్‌గా ప్రశాంత్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పాదయాత్ర ద్వారా ఇంటింటికీ తిరిగి, ఓట్లను అభ్యర్థించారు. లాస్యనందితకు అన్నివర్గాల జనం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వార్డులో చేపట్టిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ పథకాలను లెక్కలతో సహా వివరించారు.



రెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ప్రచారం చేస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, దేవులపల్లి శ్రీనివాస్‌లు

## తన తండ్రి మాదిరిగానే తనను గెలిపించాలి..

'ఇన్ని పథకాలు ఇచ్చింది కేసీఆర్, తెచ్చింది దివంగత ఎమ్మెల్యే, తన తండ్రి సాయన్న. నేను నమ్మేది రెండే రెండు. ఒకటి కేసీఆర్‌ను రెండోది తన తండ్రి చేసిన అభివృద్ధితో పాటు కంటోన్మెంట్ ప్రజలను' అని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత అన్నారు. కంటోన్మెంట్‌ను అభివృద్ధి శిఖరంగా మార్చేందుకు నిరంతరం శ్రమిస్తానని, తన తండ్రి మాదిరిగానే తనను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలు నయవంచక దోపిడీ పార్టీలన్నారు. కాంగ్రెస్ అంటే కరువు, కష్టాలు, కన్నీళ్లని.. బీఆర్ఎస్ అంటే శాంతి, సంక్షేమం, అభివృద్ధి, తాగు, సాగు నీరన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని, ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని ప్రశ్నించారు. ఈ పాదయాత్రలో బోర్డు మాజీ సభ్యురాలు అనితాప్రభాకర్, బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు సాయికిరణ్, గజ్జెల గోపాల్, ప్రశాంత్, మహేశ్, సంతోష్, శంకర్, మధుకర్, మురళీ యాదవ్, నిత్యానంద్, త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సాయన్న ఆశయ సాధనకు కృషి చేస్తాం

కంటోన్మెంట్, అక్టోబర్ 13: దివంగత ఎమ్మెల్యే సాయన్నకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు శ్రద్ధాంజలి ఘటించారు. శుక్రవరాం కార్ఖానాలోని సాయన్న నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయన్న ఆశయ సాధన కోసం పాటుపడతామన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో ప్రజల ముందుకు వస్తున్న కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత, పార్టీ నాయకురాలు నివేదితతో పాటు మార్కెట్ ఇన్‌చార్జి చైర్మన్ చింతల వేణుగోపాల్‌రెడ్డి, మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, నేతలు సదానంద్‌గౌడ్, మురళీయాదవ్, పనస సంతోష్, ధన్‌రాజ్, నాగరాజుతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







**సొంత ఊర్లకు పయనం:** పాఠశాలలు, కాలేజీలకు దసరా సెలవులు వచ్చాయి. నగరాని విడిచి ప్రజలు పల్లెబాట పట్టారు. పిల్లా పాపలతో సొంత ఊర్లకు బయలుదేరారు. సుమారు రెండు వారాలు హైదరాబాద్ బోసిపోనుంది. శుక్రవారం సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్ ఆవరణలో సొంత ఊర్లకు వెళ్తున్న ప్రయాణికులు కనిపించిన దృశ్యం. – మారేడ్‌పల్లి, అక్టోబర్ 13

## బీఆర్ఎస్ గెలుపే ధ్యేయంగా లక్ష్యం

కంటోన్మెంట్, అక్టోబర్ 13: ఎన్నికల నగారా మోగగానే కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. దీంతో పాటు కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పార్టీ అధిష్టానం నియమించడంతో కార్య రంగంలోకి దూకనున్నారు. ఈ క్రమంలో నేడు కార్ఖానాలోని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత క్యాంపు కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు సన్నాహక సమావేశం సహా కంటోన్మెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో కీలక సమన్వయ సమావేశం జరుగనున్నది. రాష్ట్ర మంత్రి తలసాని ఆధ్వర్యంలో జరగనున్న ఈ భేటీకి ముఖ్య నేతలందరూ హాజరుకానున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత గెలుపు ఖాయమైనా..మెజార్టీ లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ మేరకు ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు నేడు ముఖ్య నేతల సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

## మంత్రిని కలిసిన ఆలయ ఈఓ




మంత్రి తలసాని శ్రీనివాస్‌కు దేవీశరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ ఈఓ అరుణ కుమారి, చైర్మన్ సి . సంతోష్ యాదవ్, పాలక మండలి సభ్యులు

మారేడ్‌పల్లి, అక్టోబర్ 13: వెస్ట్‌మారేడ్‌పల్లిలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఈఓగా పదవీ బాధ్యలు చేపట్టిన అరుణ కుమార్ శుక్రవారం మారేడ్‌పల్లిలోని మంత్రి నివాసంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను ఆలయ చైర్మన్ సి. సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా ఆలయంలో జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను ఆలయ ఈఓ అరుణ కుమారి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగేందర్ యాదవ్, చొల్లేటి రమేష్, నర్సింగ్‌రావు, వేణుగోపాలచారి, పద్మజా, భాస్కర్, ఆలయ ప్రధాన అర్చకులు టి. రాజేశ్వర శర్మ, తదితరులు ఉన్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మితే మోసపోతాం

**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి**

కంటోన్మెంట్, అక్టోబర్ 13: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధితో అందరిచూపు బీఆర్ఎస్ వైపే ఉందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం ఆయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. తొమ్మిదేండ్లలోనే బీఆర్ఎస్ సర్కారు ఊహించని అభివృద్ధి చేసిందని, ప్రజలు మరోసారి ఆశీర్వదించి మరింత అభివృద్ధికి సహకరించాలని కోరారు. కొందరు స్వార్థ రాజకీయాల కోసం ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు నమ్మితే మళ్లీ అభివృద్ధి వెనక్కి వెళ్లిపోతుందన్నారు. కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత గెలుపు తథ్యమని, మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.



**పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి**

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు నివేదిత అన్నారు.శుక్రవారం ఏడో వార్డు పరిధిలోని సెంట్రల్ బట్రీ బస్తీలో కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లాస్య నందితకు మద్దతుగా బోర్డు మాజీ సభ్యురాలు భాగ్య శ్రీ శ్యాం కుమార్ తో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు.

– బొల్లారం,అక్టోబర్ 13